www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 10, జూలై 2024 పేజీలు : 4

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

**భట్టి, కోమటి రెడ్డి, తుమ్మలతో కలిసి ఐడిఓసిలో రైతు భరోసా జిల్లాస్థాయి వర్క్ షాప్ నకు హాజరు..**



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10:30 గంటలకు రఘునాథపాలెం మండలం వీ.వెంకటాయపాలెంలోని ఐడిఓసిలో జరిగే రైతు భరోసా జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# సాగునీరు అందించడమే లక్ష్యం

**పది లక్షల ఎకరాలకు**

- పూసగూడెం పంప్ హౌస్‌ను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల
- పంపు హౌస్ లో ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ పనులు పూర్తి, ట్రయల్ రన్‌కు సిద్ధంగా మోటార్లు
- తీరనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కోరిక వ్యవసాయ, సహకార అండ్ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో..



పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్‌కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు.

● భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై**

# ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు డి. మధుసూదన్ నాయక్, సన్యాసయ్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన మిగతా2 లో..

**ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల**

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

- అటకెక్కినఫీజులు నియంత్రణ చట్టం..
- పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలి
- ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి..
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం :** గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ని తక్షణ విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని మిగతా2 లో..




**బాలుడి ప్రాణం మీదకు తెచ్చిన**

# నిర్లక్ష్యం..

- పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో తెరిచి ఉన్న సెప్టిక్ ట్యాంక్
- ప్రమాదవశాత్తు అందులో పడిన బాలుడు ...
- కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు... పరిస్థితి విషమం..

**పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్:** నిత్యం వేల మంది రోగులతో ఉండే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి నిర్వాహకుల నిర్లక్ష్యం ఓ బాలుడి ప్రాణం మీదకు తెచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మరుగుదొడ్ల మిగతా2 లో..



**పాల్వంచ పట్టణ జనాభాకు అనుగుణంగా**

# మౌలిక వసతులు కల్పిస్తా..

- రూ: నాలుగు కోట్ల(డిఎం.ఎఫ్.టి) అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ కూనంనేని శంకుస్థాపన
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన
- రూ.60కోట్లతో ఏపీ స్టిల్స్-పట్టినగర్ బైపాస్ రోడ్డు పనులు ప్రారంభిస్తాం
- నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి
- నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదు
- అభివృద్ధి నిర్మాణాలపై అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలి
- ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు

2లో..



# టీబీ ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్స్ చేసి బేసిక్ అమలు చేయాలి



**ఖమ్మం/ తల్లాడ జూలై 9 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని టీబీ విభాగంలో పనిచేస్తున్న టీబీ ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్స్ చేసి బేసిక్ పై అమలు కోసం H-1 INTUC యూనియన్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కి టిబి (NTEP) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్, బేసిక్ పే అమలు చేయాలని, ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే కాంట్రాక్ట్ విధానంలో రిటైర్మెంట్ అయినా వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎలాంటి క్రమబద్ధీకరణకు నోచుకోకుండా అధ్వానమైన జీవితాలను గడుపుతున్నారు. కావున ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి టీబీ ఉద్యోగులకు న్యాయం చేస్తారని H-1 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సురేష్ వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో హెచ్ ఓ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశ్రీ పాల్గొన్నారు.

# ఇలపోగు సైదమ్మ ను పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన పరికపల్లి శ్రీను

**ఖమ్మం/ వైరా జూలై 9 (అక్షరంన్యూస్):**



కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామానికి చెందిన ఇలపోగు సైదమ్మ ప్రమాదవశాత్తు ఇటీవల తలకు గాయం అవ్వడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పరుకుపల్లి శ్రీను మంగళవారం వారిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని, అండగా ఉంటామని ప్రజా సేవ చేయడం లో ఆనందం వుందని అన్నారు. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చిన అండగా వుండి ఆదుకుంటానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కంటి నరేష్, తడకమళ్ళ బసవయ్య, యలమంద, వెంకన్న, రాంబాబు, అర్జున్, నవీన్, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీతాల భవాని పండుగ



**- ఆ ప్రకృతికి ప్రణమిల్లటం అనాది నుంచి వస్తున్న గోర్ సంప్రదాయం**

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై9(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం తో పాటు అన్ని గ్రామాల తండాలలో ప్రతి ఏటా జరుపుకునే ప్రకృతిని పూజించే పండుగ సీత్లా ప్రాచీనకాలం నుంచి తండాల్లో కొనసాగుతున్న ఆచారం గిరిజనుల పశుసంపద రక్షణ కోసం, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రాచీన కాలం నుంచి జరుపుకునే పండుగ సీత్లా ఉత్సవం. ఈ వేడుకను గోర్‌బంజారాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో చేపడతారు. వర్షాకాలం ప్రారంభంలో పెద్ద పుషాల కార్తెలో గిరిజన తండాల్లో సీత్లా పండుగ సందడి కనిపిస్తుంది. ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటు,అన్ని గిరిజన తెగల్లోనూ ఈ పండుగ జరుపుకోవడం విశేషం. స్థానికంగా ఈ పండుగను దాటుడు పండుగ,భవానీ పండుగగా కూడా గిరిజనులు పిలుస్తారు.

**ఆకట్టుకునే పూజా విధానం..**

వర్షాకాల ఆరంభంలో పునర్వసు (పెద్దపుషాల) కార్తెలో ఏదైనా ఒక మంగళవారం సీత్లా మాతను గిరిజనులు కొలుస్తారు. అన్ని పండుగల వలే ఇళ్లలో కాకుండా తండాకు దగ్గరలో ఉండే చెరువు ఒడ్డున ఈ పూజ చేస్తారు. పొడవాటి రాళ్లతో తయారు చేసిన ఏడు ప్రతిమలను ఒకే వరుసలో ప్రతిష్ఠించి,వాటికి ఎదురుగా వంద అడుగుల దూరంలో లుంకడ్యా ప్రతిమను ఏర్పాటు చేస్తారు.

**సీత్లా పండుగ రోజు సెలవు ప్రకటించాలి..**

అజ్మీర భాస్కర్ నాయక్ గిరిజన నాయకుడు గిరిజనులు సీత్లాపండుగ పెద్దపుషాల కార్తెలో మొదటి,రెండో మంగళవారం జరుపుకునేవారు. అలా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తండాల్లో మంగళవారం రోజు (జూలై 9)న జరుపుకుంటున్నారు. ఒకేరోజు జరుపుకోవడంతో ఈ ప్రభుత్వం లోనైన సిత్లా పండుగకు గుర్తింపు ఇవ్వాలని. ప్రతిఏటా పెద్దపుషాల కార్తె మొదటి మంగళవారం సీత్లాపండుగ రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి వారు కోరారు?.

## గోశాలను సందర్శించిన బిజెపి నాయకులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 09, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని శ్రీ ధర్మశాస్త్ర గోషాలను బిజెపి నాయకులు మంగళ వారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలో ఉన్న గోవుల యోగక్షేమాలు తెలుసుకున్నారు వాటి నిర్వహణకు సంబంధించి పూర్తి సహకారం బిజెపి పార్టీ తరుపున ఉంటుందని నిర్వాహకులకు తెలిపారు. గోశాలను నిర్వహిస్తున్న సూర్య ను బిజెపి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు, ఎలవెని తిరుపతి, ఎనగందుల సతీష్, బుర్ర సతీష్ గౌడ్, శేకర్ మాస్టర్, చిట్టవేని సదయ్య, పోచంపల్లి ఈశ్వర్, ఇగురం రామస్వామి, మెండ శంకరయ్య, సలిగంటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/ జులై8(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం నర్మల గ్రామనికి చెందిన దండుగుల శ్రీనివాస్ (45)అనే వ్యక్తి వడ్డెర కులానికి చెందిన అతని వృత్తి పని బండ కొట్టడం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు కాగా ఎప్పటిలాగే పొలంలో బండ కొట్టడానికి వెళ్లి సాయంత్రం పని ముగిసుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అక్కడ పనిచేస్తున్న కంప్రెషర్ ట్రాక్టర్ డ్రైవర్ లేకపోవడంతో డ్రైవింగ్ రాకున్నా శ్రీనివాస్ ట్రాక్టరు ను తీసే క్రమంలో అదుపుతప్పి బోర్లపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతిడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 09/ అక్షరం న్యూస్ :** ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. కార్పోరేషన్ పరిధిలో మంగళవారం 10, 14, 21 వ వార్డులలో చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, జవాన్లు, స్యాట్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## 7 వ వార్డులో వన మహోత్సవం




**చొప్పదండి/ కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో మంగళవారం రోజున మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 7 వ వార్డులో వన మహోత్సవం నిర్వహించారు. ఈయొక్క వన మహోత్సవం లో భాగం గా 7 వ వార్డులోని ఇంటింటికి మొక్కలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈయొక్క కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు,మున్సిపల్ మేనేజర్ డీ. ప్రశాంత్ కుమార్,ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్నం అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాణి,వార్డు ఆఫీసర్ లు కె. లక్ష్మయ్య,ఎస్. మహేష్ పీ.సాగర్ ఎం. వీరేశం,ఆర్. కొమురయ్య,ఎం. మల్లయ్య,వీ. ప్రకాష్,ఎన్. జ్యోతి,ఎం. సుధాకర్,జీ. స్వర్ణ కుమారి,మున్సిపల్ సిబ్బంది, 7 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మీరే బలం..మీరే నా బలగం...!

- వేములవాడ 'కృతజత' సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మీరు తయారు చేసిన కార్యకర్తను నేను
- మీకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా.
- అహంకారం దరి చేరనీయను.
- మీ బాధ్యతలను మోసేందుకు సిద్ధం.
- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వేములవాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.
- రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం.
- భారీ మెజారిటీతో గెలిపించిన వివిధ కుల, వృత్తి సంఘాలను సన్మానించిన బండి సంజయ్.





**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై – 09 (అక్షరం న్యూస్):** "నేను మీరు తయారు చేసిన కార్యకర్తను. కింది స్థాయి నుండి ఎదిగిన వ్యక్తిని. మీకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు, కుల సంఘాల నాయకులకు రెండు చేతులు జోడించి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నా. మీకు సాయం చేయడం నేను బాధ్యతగా భావిస్తానే తప్ప ఎన్నడూ అధికారం ఉందని అహంకారంతో వ్యవహరించను. నా బాధ్యతను ఎన్నడూ మీపై పెట్టను. కానీ మీ బాధ్యతలను నేను మోసేందుకు సిద్ధంగా ఉన్నా"అని "అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సిద్ధమని, ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని కోరారు.

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు కృతజతలు తెలిపేందుకు వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సభకు బండి సంజయ్ హాజరై వివిధ కుల, వృత్తి సంఘాల నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఏమన్నారంటే.

నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన మీ అందరికీ రెండు చేతులు జోడించి ధన్యవాదాలు చెబుతున్నా. నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడంలో మీ అందరి భాగస్వామ్యం ఉంది. మీరు నన్ను గెలిపిస్తే నేను మీ తరపున మోదీకి ఓటేసిన. మీరు భారీ మెజారిటీతో గెలిపించినందునే నన్ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీ నమ్మకాన్ని నేను ఎన్నడూ వమ్ము చేయను.

కొన్ని పార్టీలకు బాంబు పేలుళ్లు లేవని, అర్ధరాత్రి నక్సలైట్ల హత్యల్లేవని బోర్ కొడుతోందట. అవేమీ లేకుండా చేసిన వ్యక్తి మోదీ. ఒకవేళ మోదీ ప్రభుత్వం లేకుంటే 370 ఆర్టికల్ రద్దు చేసే సాహసం ఎవరూ చేసేవాళ్లు కారు. మొన్నటి వరకు పార్లమెంట్ చేసే చట్టాలు జమ్మూకాశ్మీర్ లో వర్తించేవికావు. భారతీయ జెండా ఎగిరేది కాదు... అందుకే 370 ఆర్టికల్ ను రద్దు చేసినం. అక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం మోదీ సర్కార్ తోనే సాధ్యమైంది.

ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం. కానీ కేంద్రం వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదు. ఈసారి నేను కేంద్ర మంత్రినయ్యాను. వెంటనే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పర్యటన, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన. ఆయన కూడా సానుకూలంగా ఉన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యేసహా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొండగట్టు, రాజన్న ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతా. ఈ విషయంలో అందరూ కలిసి రావాలని కోరుతున్నా.





నేను మీరు తయారు చేసిన కార్యకర్తను. కింది స్థాయి నుండి ఎదిగిన వ్యక్తిని. మీకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా. మీకు చేదోడువాదోడుగా ఉంటా. మీకు సాయం చేయడం నేను బాధ్యతగా భావిస్తానే తప్ప ఎన్నడూ అధికారం ఉందని అహంకారంతో వ్యవహరించిన. నా బాధ్యతను ఎన్నడూ మీపై పెట్టను. కానీ మీ బాధ్యతలను నేను మోసేందుకు సిద్ధంగా ఉన్నా. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. అందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం.

## యువత క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి



**- ఎస్ ఐ శేఖర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -09(అక్షరం న్యూస్ ):** యువత క్రీడల్లో రాణించి , క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలని, యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి అన్నారు .ముస్తాబాద్ మండల కేంద్రంలో దోస్తీ మీట్ జిల్లాస్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీల్లో భాగంగా ముస్తాబాద్ మండల క్రీడాకారులకు ఎస్ ఐ శేఖర్ రెడ్డి వాలీబాల్ కిట్లు అందచేశారు. జిల్లా స్థాయిలో 12 తేదీన జరగబోయే ఫైనల్ క్రీడల్లో పాల్గొని ముస్తాబాద్ కు మొదటి బహుమతి ద్వితీయ బహుమతి పేరు తీసుకురావాలనికోరారు. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు ,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, వుచ్చిడి బాల్రెడ, కోల కృష్ణ, మిరుదొడ్డి భాను, రంజాన్ నరేష్, కానిస్టేబుల్ రాజశేఖర్, కుమార్ మండల యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



**-ఏబీవీపీ చొప్పదండి నగర్ శాఖ ఆధ్వర్యంలో వేడుక**

**చొప్పదండి/ కరీంనగర్,జులై 09 (అక్షరం న్యూస్ ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర లా స్టూడెంట్స్ ఫోరమ్ కో కన్వీనర్ నక్క ప్రమోద్ కుమార్ పాల్గొని జెండా ఎగరవేసినారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థి పరిషత్ 76 ఏళ్ల నుండి చేసిన ఉద్యమాలను,విద్యార్థి పరిషత్ చేసిన దేశం కోసం పని చేసిన గొప్పతనాన్ని చెప్పారు.అలాగే విద్యార్థి పరిషత్ లో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిని కూడా స్మరించుకోన్నారు.విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకత, ద్వారా ఏదైతే పనిచేస్తుందో ఆ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్.డీ కన్వీనర్ రాజు,నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్, ఏబీవీపీ నాయకులు ప్రశాంత్, కుమార్, వెంకటేష్,అజయ్,శ్రీనివాస్, అభినయ్ , శ్రీహరి, మణికంఠ, ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.